# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 281 | వరంగల్ | గురువారం, 13 ఆగస్టు 2026 | పేజీలు : 02




విద్యుత్ శాఖ డీఈగా కృష్ణ బాధ్యతల స్వీకరణ | 2

## సమీకృత వ్యవసాయంతో రైతులకు ఆదాయం

- డ్రిప్, మల్చింగ్ విధానాలతో నీటి వినియోగం
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి వాణి :** రైతులు సమీకృత సాగు విధానాలను అవలంబిస్తూ, తక్కువ నీటితో అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. బుధవారం, జిల్లాలోని ఘనపూర్ స్టేషన్‌కు చెందిన రైతు ఊర లింగయ్య సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. సుమారు 8 ఎకరాల విస్తీర్ణంలో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించి, రైతుతో పంటల సాగు, నీటి వినియోగం, దిగుబడులు, మార్కెటింగ్, తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.







### పంటల సాగు, మార్కెటింగ్ పై రైతులకు సహకారం

రఘునాథపల్లి, పాలకుర్తి వాణి: బహుళ అంతస్తుల సాగు విధానాలతో రైతులు అధిక ఆదాయం పొందేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం జిల్లాలోని రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామంలో బహుళ అంతస్తుల వ్యవసాయ విధానంలో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్న రైతు మంద రాములు వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర సందర్శించారు. సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో రైతు చేపడుతున్న వివిధ రకాల పంటల సాగు విధానం, సాగునీటి సదుపాయాలు, పంటల నిర్వహణ, దిగుబడులు, మార్కెటింగ్, తదితర అంశాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్షేత్రంలో మునగ, సపోటా, సీతాఫలం, అరటి, అంజీర్, నిమ్మ వంటి ఉద్యాన పంటలతో పాటు బీరకాయ, సొరకాయ, తదితర కూరగాయల పంటలను రైతు సాగు చేస్తున్నట్లు కలెక్టర్ కు వివరించారు. డీఏఓ అంబికా సోనీ, డీఆర్డీఓ భాస్కర్, కేవీకే శాస్త్రవేత్త రమ్య, ఉద్యానవన శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# యుఎస్పీసీ ఆధ్వర్యంలో దశలవారి ఆందోళన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయులు USPC ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళన చేపడుతున్నట్టు, సత్వరమే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి, తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.పాఠశాలలు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని USPC గా అనేక మార్లు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు.ఈ నేపథ్యంలో పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను మరోసారి మీ దృష్టికి తీసుకురావడానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు.రెండవ దశ కార్యాచరణలో భాగంగా మధ్యాహ్న భోజన సమయంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం సమర్పించినట్లు చెప్పారు. CPS రద్దు చేసి, OPS ను పునరుద్ధరించాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ఆగస్టు 19 న జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని, ఆగస్టు 29 న రాష్ట్ర రాజధానిలో వేలాది మంది ఉపాధ్యాయులతో నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని అన్నారు. అప్పటికి సమస్యలు పరిష్కారం కానీ పక్షంలో అసెంబ్లీ వర్షాకాలం సమావేశాల సందర్భంగా "ఛలో అసెంబ్లీ" నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా USPC స్టీరింగ్ బాధ్యులు MD. షరీఫ్ , USPC మండల స్టీరింగ్ బాధ్యులు V.బాబయ్య , D. వేంకటేశ్వర్లు ,CH. శ్రీనివాస్ , CH. రమేష్ , P. వెంకట నర్సయ్య , D. సూర్య ప్రకాష్ ఇమ్మడి అశోక్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రైతులు సమగ్ర వ్యవసాయ విధానాలపై దృష్టి

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** ఘనపూర్ (స్టేషన్) మండలంలోని ఛాగల్ గ్రామంలో రైతుల వ్యవసాయ క్షేత్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించి, రైతులతో మాట్లాడారు. పంటల సాగు విధానం, నీటి లభ్యత, ఫార్మ్ పాండ్స్, డ్రిప్ ఇరిగేషన్, ప్రత్యామ్నాయ పంటలు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.





# విద్యుత్ శాఖ డీఈగా కృష్ణ బాధ్యతల స్వీకరణ

**పాలకుర్తి వాణి, తొర్రూరు :** తొర్రూరు మండల నూతన విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ (DE)గా కృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృష్ణ కి శుభాకాంక్షలు తెలిపారు. తొర్రూరు డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరా, ప్రజలకు ఎదురవుతున్న విద్యుత్ సమస్యల పరిష్కారం, విద్యుత్ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులను సమర్థవంతంగా చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆకాంక్షించారు.

# సమాజ సేవలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ కు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5 కంప్యూటర్లు పంపిణీ చేశారు. సమాజ సేవలో అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుందని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలకు కంప్యూటర్ అందించిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్ మరింత అభివృద్ధి చెంది అనేక సేవా కార్యక్రమాలు చేయాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి , AAPC చైర్ పర్సన్ దేశబోయిన శ్రీలత ,పాఠశాల ఉపాధ్యాయులు , MRC సిబ్బంది పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు దాడి ప్రజాస్వామ్యంపై

# దాడి లాంటిది..

### హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్

**పాలకుర్తి వాణి,పెద్దవంగర:** మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలంలో ప్రముఖ దినపత్రికలో న్యూస్ రిపోర్టర్ గా సేవలందిస్తున్న కుమ్మరి రామ్మూర్తి మంగళవారం రాత్రి సమయంలో ఒక పార్టీ చెందిన ఫ్లెక్సీలు చింపుకున్నారనే సమాచారం మేరకు విలేఖరి రామ్మూర్తి అక్కడికి వెళ్లి సెల్ ఫోన్ ద్వారా ఫోటోలు తీస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు వచ్చి అతనిపై దాడి చేయడము ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ తీవ్రంగా ఖండించారు. వెంటనే సదర్ వ్యక్తులపై లీగల్ గా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341